# దేవుడు మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును ఎందుకు వేశాడు?

Subject-42

By. **Rev.Dr.K.Noah. Director. WORD BIBLE COLLEGE**

***ధ్యాన వాక్యము ఆది.3:1-7***

ఆదికాండంలో 3వ అధ్యాయంలో మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షఫలమును దేవుడు ఎందుకు వేశాడు అనేది నేడు ప్రపంచంలో ప్రజలలో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. బైబిల్‌ని సరిగా చదవని, బోధించని బోధకులు ఇది ఒక మిష్టరీ అని దేవుడు దాచియుంచిన సత్యమని, మనం దానిని ప్రశ్నించకూడదని రకరకాలుగా కథలు వినిపిస్తున్నారు. ఫలితంగా బైబిల్ లోకానికి అర్థంకాని ఒక వేదంలా మిగిలిపోతుంది. ఇదంతా నిజం కాదు. దీనికి సమాధానం బైబిల్‌లో స్పష్టంగా వ్రాయబడియున్నది. గమనించండి. దేవునిలక్షణాలలో ఒకటి ఆయన సర్వాంతర్యామి.

**యెహోవా అను నేను హృదయమునుపరిశోధించువాడను,అంతరింద్రియములనుపరీక్షించువాడను యిర్మీయా 17:10**

**హృదయంను శోధించువాడు సైన్యములకు అధిపతియగు యెహోవాయే............యిర్మీయా. 11:20**

**యెహోవా హృదయమును లక్ష్యపెట్టును. ........1 సమూయేలు.16:7**

దేవునికి పై లక్షణములు ఉంటే ఆదాము,హవ్వల ఆలోచన తెలియదా?దేవుడు సర్వాంతర్యామి.సర్వజ్ఞానికదా హవ్వ,ఆదాము ఆచెట్టు ఫలములను తింటారని దేవునికి తెలియదా? దేవుడు తెలిసికూడా ఈ వృక్షమును ఎందుకు వేశాడని అనేకమంది దేవుని తప్పుపడుతున్నారు. దేవునికి అంతా తెలుసు. మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును వేయడంలో మనకు తెలియని పోరాటము జరిగినదని బైబిల్ బోధిస్తుంది.

**మనకు తెలియని పోరాటం.**

హెబ్రీ. 2:5. మనం మాట్లాడుచున్న రాబోవు లోకమును దేవుడు దూతలకు లోబరచలేదు..

8వ. ఆయన సమస్తమును వానికి(నరునికి)లోబరిచినపుడు వానికి లోబరచకుండా దేనిని విడిచిపెట్టలేదు.

## దేవదూతల పని

**హెబ్రీ 1:14.**

వీరందరూ(దేవదూతలు)రక్షణయనుస్వాస్థ్యమునుపొందబోవువారికి(నరులకు)పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు.

అపవాది దేవునిమీద తిరుగుబాటుచేశాడు.కారణం దేవుని సింహాసనం కోసం కాదు.కాబట్టి లూసీఫర్ దేవునిమీద ద్వేషమును పెంచుకున్నాడు.అపవాది ప్రధానత్వమును కోరుకున్నాడు.దేవుడు ప్రధానత్వమును ఇవ్వలేదు ,సేవకులుగా నిర్ణయించాడు. అందేకే అపవాది తిరుగుబాటుచేశాడు.

## లూసీఫర్ స్థితి.

**యెహెజ్కేలు. 28:13.** దేవుని తోటయగు ఏదేనులో నీవుంటివి.

14వ .అభిషేకము పొంది కెరూబువై యొక ఆశ్రయముగా నీవుంటివి. దేవునికి ప్రతిష్టితమైన పర్వతము మీద నీవుంటివి.

17వ. అయితేనీకు కలిగిన విస్తారమైన వర్తకము చేత లోలోపల నీవు అన్యాయమును పెంచుకొని పాపాము చేయుచు వచ్చితివి గనుక. 17వ. కావున నేను నిన్ను నేలమీద పడవేసెదను.

**ప్రకటన 12:7-9** అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. మీఖాయేలును అతని దూతలను ఆ ఘటసర్పముతో యుద్ధం చేయవలెనని యుండగా, ఆ ఘట సర్పమును దాని దూతలును యుద్ధము చేసిరిగాని గెలువలేకపోయిరి. గనుక పరలోకమందు వారికిక స్థలము లేకపోయెను. కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు, సాతాననియు పేరుగల అది సర్పమైన ఆ మహాఘటసర్పము పడద్రోయబడెను. అది భూమి మీద పడద్రోయబడెను. దాని దూతలు దానితో కూడా పడద్రోయబడిరి.

**దేవుని ఆలోచన సభ.**

**యోబు15: 8.. నీవు దేవుని ఆలోచన సభలో చేరియున్న వాడవా?**

దేవుడు భూమిమీద ఏమి చేయాలని అనుకుంటాడో ఈ ఆలోచన సభలో నిర్ణయాలు తీసుకుంటాడు. ఇది ఒక కమిటి మీటింగ్ లాంటిదని చెప్పుకోవచ్చు.ఈ ఆలోచన సభలో నిర్ణయించినదే భూమి మీద జరుగుతుంది.

**యోబు. 1:6. దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి తటస్థించెను.**

**(యోబు 2:1.,38:7)**

1రాజులు. 22:19. యెహోవా సింహాసనాసీనుడైయుండగా పరలోక సైన్యమంతయూ ఆయన కుడి పార్శ్వమునను,ఎడమ పార్శ్వమునను నిలిచి యుండుట చూచితిని . ఒకడు ఈ విధముగాను, మరియొకడు ఆవిధముగా యోచన చెప్పుచుండిరి.

దానియేలు. 7:9. ఇంకా సింహాసనములను వేయుట చూచితిని. మహా వృద్ధుడు ఒకడు కూర్చుండెను. ఆయన వస్త్రము హిమము వలే దవళముగాను, ఆయన తల వెంట్రుకలు శుద్ధమైన గొఱ్ఱెబొచ్చు వలె తెల్లగాను ఉండెను.....వేవేల కొలది ఆయనకు పరిచారకులు ఉండిరి.కోట్లకొలది మనుషులు ఆయన ఎదుట నిలిచిరి.

కీర్తన. పరిశుద్ధుల సభలో ఆయన మిక్కిలి భీకరుడు.

దేవుని ఆలోచనలు ఈ ఆలోచన సభలో తీర్మానములు చేయబడిన తర్వాత దేవదూతలు వాటిని నెరవేర్చుటకు భూమి మీదకు పంపబడతారు.

## అపవాది పరలోకంలోనికి వెళ్లగలడు.

### 1.యోబును గురించి వాదన

**యోబు. 16-8**.. దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకైవచ్చిన దినమొకటి తటస్తించెనుఆ దినమున అపవాది అను వాడు వారితో కలసి వచ్చెను. యెహోవా ఎక్కడనుండి వాచ్చావని వానిని అడుగగా అపవాది భూమిమీద అటుఇటు తిరుగులాడుచు, అందులో సంచరించుచు వచ్చితిననెను..

**8వ.** అందుకు యెహోవా నాసేవకుడైన యోబు సంగతి అలోచించితివా?అతడు యధార్థవర్తనుడును, న్యాయవంతుడునైదేవుని యందు భయభక్తులు కలిగి చెడుతనమును విసర్జించిన వాడు భూమిమీద అతనివంటివాడెవడును లేడు.

### 2.ప్రధానయాజకుడైన యెహోషువగురించి వాదన.

జకర్యా 3:1. మరియూ యెహోవా యెదుట ప్రధాన యాజకుడైన యోహోషువ నిలువబడియుండుటయు, సాతాను ఫిర్యాదియై అతని కుడి పార్శ్వమును నిలువబడుటయు నాకు కనపరిచెను.

3వ.యెహోషువ మలిన వస్త్రములు ధరించిన వాడైనిలబడెను

### *2మ మ.మోషే శరీరంను గూర్చివాదన.*

యూదా. 9వ. అయితే ప్రధాన దూతయైన మిఖాయేలు అపవాదితో వాదించుచు మోషేయొక్క శరీరమును గురించి తర్కించినపుడు............

దేవుడు భూమ్యాకాశములను సృష్టిస్తున్నప్పుడు ఇదే వాదన జరిగినది. తన పిల్లలు తనమాట వింటారని దేవుడు, కాదు నువ్వు సృష్టించిన నీ పిల్లలు నా మాట వింటారని అపవాది.............ఇలా వాదనలు జరిగాయి.యోబు విషయంలో జరిగినట్టుగానే. అందుకే దేవునికి అపవాదికి జరిగిన వాదనలలో బాగంగానే మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షం వేయబడినది.

## *దేవునిసంకల్పము.*

**ఎఫెసు1:6**. యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులను స్వీకరించుటకై మనలను ముందుగా తన కోసంనిర్ణయించుకొని .......జగత్తుపునాది వేయబడకమునుపే ఆయన క్రీస్తులోమనలనుఏర్పరచుకొనెను

**1థెస్సలోనిక. 5:9.** క్రీస్తు ద్వారా రక్షణపొందుటకే మనలను దేవుడు నియమించెను గానీ ఉగ్రత పాలగుటకుకాదు.

## అపవాది లక్షణము.

దేవుడిని రెచ్చగొట్టి ఆయన తత్వాన్ని పోటీగా పెట్టి దేవుని ప్రజలను దేవుడే జలప్రళయంలో చంపుకునేట్టు అపవాది చేశాడు.

## గేమ్ ప్రారంభం అయినది.

సృష్టిలో అవసరం లేకపోయినప్పటికీ మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును వేయవలసి వచ్చింది.ఆదాము హవ్వలకు పోటీలో భాగంగా గుర్తు చేస్తున్నాడు. ఆచెట్టు ఫలము తినవద్దని.

**ఆది. 2:16,17. దేవుడైన యెహోవా-ఈ తోటలోనున్న ప్రతి వృక్షఫలమును నీవు నిరభ్యంతరముగా తినవచ్చును. అయితే మంచిచెడ్డల తెలివినిచ్చువృక్షఫలమును తినకూడదు.**(ఇద్దరికీ చెప్పాడు)

**అపవాది పార్టు వచ్చింది.**

**యాక్షన్ ప్రారంభించాడు. దేవునిమీద అనుమానంతో పోటీ ప్రకారం దేవుడు వాళ్లకు మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును గురించి చెప్పాడో లేదో  అని మొదట తెలుసుకోవాలని అనుకున్నాడు.అందుకే డైరెక్టుగా పోటీలోనికి దిగకుండా ఈ ప్రశ్న అడిగాడు.**

**ఆది. 3:1.** ఆస్త్రీతో.. ఇదినిజమా?.......ఈ తోటలో చెట్లలో దేనిఫలమునైనను తినకూడదని దేవుడుచెప్పెనా?

(ఒక్క హవ్వతోనే రాంగ్ డైరెక్షన్‌లో గెలవడానికి పోటీకొచ్చాడు అపవాది)

**ఆది.3:2.** అందుకు ఆ స్త్రీ-ఈ తోట చెట్లఫలములన్నింటిని మేముతినవచ్చును అయితే తోట మద్యనున్న మంచిచెడ్డల తెలివినిచ్చుచెట్టు ఫలాన్ని తినకూడదు, వాటిని ముట్టకూడదు అని చెప్పెనని సర్పముతోచెప్పెను.

ఆపరేషన్ ప్రారంభం అయింది.  తాత్కాలికంగా విజయం సాధించాడు అపవాది. దేవుడు ఇది గ్రహించిన వాడై జీవవృక్ష ఫలమును ప్రక్కనే పెట్టినా ఆదాము, హవ్వలు గ్రహించలేదు.రహస్యంగాదేవుడు పెట్టిన పరిష్కారమును గ్రహించలేదు.

**దేవుడు పెట్టిన పరిష్కారం**

ఆది.3:22కాబట్టి అతడు ఒక వేళ తన చెయ్యి చాచి జీవ వృక్ష ఫలమును కూడా తీసుకొని తిని నిరంతరం జీవించునని

**ఆత్మలో చచ్చిన మానవుల కోసం దేవుడు ఏర్పాటుచేసిన పరిష్కారం**

ఎఫెసి.2:5. మనలను క్రీస్తుతో కూడా బ్రతికించెను.

**ముగింపు:**

అపవాదికి,దేవునికి మద్యజరిగిన పోటీలో భాగముగా ఈ చెట్టుని వేశాడుదేవుడు. అంతేగాని సర్వాంతర్యామికి ఏమీ తెలియక కాదు. తెలుసు కాబట్టే జీవ వృక్షమును కూడా వారికి సమీపముగా ఉంచాడు.

ఆది.3:22కాబట్టి అతడు ఒక వేళ తన చెయ్యి చాచి జీవ వృక్ష ఫలమును కూడా తీసుకొని తిని నిరంతరం జీవించు

నని.................

ఆమేన్